విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ

విశాలాంధ్ర-గోపాలపట్నం: గ్రేటర్ విశాఖ 92వ వార్డు గోపాలపట్నం జడ్పీ గర్ల్స్, బాయ్స్ హైస్కూల్లో 8వ తరగతి విద్యార్థులకు జీవీఎంసీ కోఆప్షన్ మెంబర్ బెహరా భాస్కరరావు ట్యాబ్ లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో 91వ వార్డు అధ్యక్షులు గునిశెట్టి శ్రీనివాసరావు, 92వ వార్డు అధ్యక్షులు జి.అప్పలస్వామి నాయుడు, ఆళ్ల పైడిరాజు, గొంతిన నాగరాజు, సురేష్, జగదీష్, ప్రధానోపాధ్యాయులు హెప్సిబా, బాయ్స్ స్కూల్ ఇన్‌చార్జ్ ఎస్.బాబురావు, స్కూల్ కమిటీ చైర్మన్‌లు గౌరోజు సురేష్, వి.రాజా మణి, స్కూల్ కమిటీ సభ్యులు వెంకటరమణ, రూప, చిన్నతల్లి పాల్గొన్నారు.

ఆనందపురం: మండల ప్రధాన కార్యదర్శి, సచివాలయ కన్వీనర్ కోన శ్రీనివాసరావు ఆధ్వర్యంలో బంటుపల్లి వారి గ్రామపంచాయతీలో ఉన్న ఎంపీయూపీ పాఠశాలలో 13 మంది ఎనిమిదో తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు కమిటీ సభ్యులు, పిల్లలు పాల్గొన్నారు. అలాగే తర్లువాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 35 మంది విద్యార్థులకు సర్పంచ్ బిఆర్‌బి నాయుడు, ఎంపీపీ శారదా ప్రియాంకలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకట్రావు, స్కూల్ చైర్మన్ బాలి రమణమ్మ, ఎంఈఓ పద్మావతి పాల్గొన్నారు.

పరవాడ: మండలంలోని ముత్యాలమ్మ పాలెం జడ్పీ హైస్కూల్లో 8వ తరగతి విద్యార్థులకు బుధవారం ట్యాబ్‌ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. హై స్కూల్ ప్రధానోపాధ్యాయుడు కె.ఎస్ మూర్తి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చింతకాయల సుజాత ముత్యాలు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు వీటి ద్వారా మెరుగైన పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చింతకాయల అమ్మోరు, ఎంపీటీసీ ఆర్జిల్లి దేవి రవి, వైసీపీ నాయకులు బొంది అచ్చిబాబు, సూరాడ స్పీడ్ మసేను, సూరాడ ముత్యాలరావు, స్కూల్ చైర్మన్ శివ, కణితి చిన సోమేశ్వరరావు, చింతకాయలు దేముడు, కనగళ్ల దేముడు పాల్గొన్నారు.

రావికమతం: మండలంలో జడ్పీ హై స్కూల్స్‌లో ట్యాబ్‌ల పంపిణీ కార్యక్రమం జరిగింది. మండల జడ్పీటీసీ, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ స్టాండింగ్ కమిటీ చైర్ పర్సన్ తలారి రవణమ్మ ఆదిమూర్తి, కో-ఆపరేటివ్ ప్రెసిడెంట్ గుమ్మడి సత్యదేవ, మండల వైస్ ఎంపీపీ భవాని ప్రసాద్, మండల పార్టీ ఉపాధ్యక్షుడు శీలం శంకర్రావు, కొత్తకోట సర్పంచ్ కోన లోవరాజు, ఉప సర్పంచ్ పందల దేవా, వైసిపి నాయకులు కేదార్ శెట్టి గున్నాజి, ఎంపీటీసీలు పూడి దేవా, కుంచ శంకర్రావు, పైల దాసు, స్కూల్ చైర్మన్ అడ్డూరు నానాజీ పాల్గొన్నారు.

మునగపాక: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం విద్యారంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని ఎంపీపీ మళ్ల జయలక్ష్మి, గ్రామ సర్పంచ్ కాండ్రేగుల నూకరాజు అన్నారు. మండలంలో వాడ్రాపల్లి గ్రామంలో విద్యార్థులకు గురువారం ఎనిమిదవ తరగతి చదువుతున్న 25 మంది విద్యార్థులకు ట్యాబ్‌లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ శరగడం అప్పనర్సమ్మ, పాఠశాల కమిటీ చైర్మన్ యల్లపు గోవిందరావు, వైస్ చైర్మన్ రాజేశ్వరి, హైస్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు బి.రత్నరాజు, ఎంపీడీవో రవికుమార్ పాల్గొన్నారు.

మల్కాపురం: పారిశ్రామిక ప్రాంతం పరిధి 61వ వార్డు ప్రకాష్ నగర్ హైస్కూల్‌లో 250 మంది ఎనిమిదో తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లను పంపిణీ చేశారు. సీఎం అందిస్తున్న అద్భుత అవకాశాన్ని విద్యార్థులందరూ సద్వినియోగపరచుకోవాలని నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో 60వ వార్డు కార్పొరేటర్ పీవీ సురేష్, 61వ వార్డు కార్పొరేటర్ కొణతాల సుధా, వైఎస్సార్‌టీయూ జిల్లా ట్రేడ్ యూనియన్ నాయకులు కలిదండి బద్రీనాథ్, పశ్చిమ ఇన్చార్జి దాడి సత్యనారాయణ, కొల్లు నూకరెడ్డి, చట్టి నూకరాజు, బుస అప్పల రెడ్డి, సోను, స్వప్న, పిలకవర, మంగ పాల్గొన్నారు.

ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి గోడపత్రిక ఆవిష్కరణ

విశాలాంధ్ర - పెందుర్తి: రాష్ట్రవ్యాప్తంగా టీడీపీ చేపట్టిన ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమానికి సంబంధించిన గోడపత్రికను ఆ పార్టీ వాణిజ్య విభాగ ప్రధాన కార్యదర్శి భరణికాన సాయినాధరావు గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఆయన మాట్లాడుతూ ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మాజీ మంత్రి, టీడీపీ పెందుర్తి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ బండారు సత్యనారాయణ మూర్తి పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు మిడతాడ మహాలక్ష్మి నాయుడు, పెందుర్తి నియోజకవర్గ టీడీపీ వాణిజ్య విభాగపు ప్రధాన కార్యదర్శి బోకం సత్యనారా యణ, మాజీ ఆర్‌ఈసిఎస్ ఛైర్మెన్ కొటాన అప్పారావు, మాజీ ఎంపీటీసీ కోరాడ శ్రీనివాసరావు, టిడిపి జిల్లా నాయకులు పల్ల తాతారావు పాల్గొన్నారు.

చంద్రబాబుతోనే రాష్ట్రానికి భవిష్యత్తు

విశాలాంధ్ర - కొమ్మాది: చంద్రబాబు నాయుడు పాలనతోనే రాష్ట్రానికి భవిష్యత్తు ఉంటుందని భీమిలి నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జ్ కోరాడ రాజబాబు అన్నారు. నెల్లూరు జిల్లా కందుకూరులో జరిగిన టిడిపి ర్యాలీలో వీరమరణం పొందిన పార్టీ కార్యకర్తలకు నివాళులు అర్పించారు. అనంతరం 5వ వార్డు పరదేశిపాలెంలో కార్పొరేటర్ మొల్లి హేమలత ఆధ్వర్యంలో టీడీపీ రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి మొల్లి లక్ష్మణరావు, జిల్లా ఉపాధ్యక్షులు వాండ్రాసి అప్పలరాజు, టీడీపీ భీమిలి మహిళ అధ్యక్షురాలు బోయిరమాదేవి, జిల్లా ఉపాధ్యక్షులు బోయి వెంకటరమణ (శ్రీను) పర్యవేక్షణలో ఇదేం ఖర్మ మనరాష్ట్రానికి కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో 5వ వార్డు ప్రధాన కార్యదర్శి ఈగలరవి కుమార్, యువత అధ్యక్షులు కొండపురాజు, భీమిలి బీసీ సెల్ అధ్యక్షులు నమ్మి శ్రీను, వార్డ్ ఉపాధ్యక్షులు ఇయ్యాపు నాయుడు, రాష్ట్ర నాయకులు గొల్లంగి ఆనంద బాబు, సీనియర్ నాయకులు బోర అప్పల సూరిబాబురెడ్డి, సీనియర్ నాయకులు సొడిపిల్లి నారాయణరావు, దొరబాబు, పరమేశ్వరావు, కామరాజు, ఆనందరావు, గురువులు, సరస్వతి, నూకరాజు, మన్యాల హనుమంత్ తదితరులు పాల్గొన్నారు.

42 ఎకరాల్లో గంజాయి పంట ధ్వంసం

విశాలాంధ్ర - ముంచింగిపుట్టు: మండల పరిధిలో గల దోడిపుట్, మాకవరం రెండు పంచాయల్లోని పలు గ్రామాల్లో 42 ఎకరాల్లో సాగు చేసిన గంజాయి పంట ధ్వంసం చేసినట్లు స్థానిక ఎస్సై కె.రవీంద్ర తెలిపారు. గంజాయి సాగు చేసి విక్రయించి పోలీసులకు చిక్కితే జైలు పాలు అయి కుటుంబాలు వీధిన పడతాయని అన్నారు. ఈ సాగుకు గిరిజనులు దూరంగా వుండాలన్నారు. గంజాయి సాగు వల్ల కుటుంబాలు చిన్నాభిన్నం అవ్వడమే కాకుండా ఆర్థికంగా నష్టపోతున్నారని అన్నారు. గంజాయి సాగు వలన అనర్థాలపై పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పరివర్తన కార్యక్రమం నిర్వహించినప్పటికీ కొంతమంది దళారుల మాటలు విని గంజాయి సాగు చేస్తున్నారని అన్నారు. ఈ దాడుల్లో పోలీస్ సిబ్బంది ఏపీఎస్పీ సిబ్బంది పాల్గొన్నారు.

త్వరలో తాగునీటి సమస్య పరిష్కారం

విశాలాంధ్ర - యస్.రాయవరం: మండలంలోని కొత్త రేవుపోలవరం గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే గొల్ల బాబూరావు హామీ ఇచ్చారు. గురువారం మండలంలోని కొత్త రేవుపోలవరం గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డీ సత్యనారాయణ, సర్పంచ్ మల్లే లోవరాజు, వైసీపీ నాయకులు పోలిశెట్టి పెద ఈశ్వరరావు, రామ చంద్రరాజు, అల్లాడ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

శ్మశానవాటిక పనులు పూర్తి చేయాలి

విశాలాంధ్ర - పెదగంట్యాడ: 75వ వార్డులో శ్మశాన వాటిక ఆధునీకరణ పనులు త్వరగా పూర్తి చేయాలని కోరుతూ విశాఖ పార్లమెంటరీ నియోజకవర్గ టీడీపీ ఉపా ధ్యక్షులు పులి వెంకట రమణారెడ్డి జీవీఎంసీ కమిషనర్ రాజాబాబుకు వినతి అందించారు. ప్రత్యేక దృష్టిసారించి దానిని త్వరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని వినతిలో కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు దోమ్మేటి అప్పారావు, పులి సురేశ్ రెడ్డి (బాబీ), కాకినాడ అప్పలరాజు, దొమ్మేటి పెరుమాళ్, బస అప్పల రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అప్పన్న క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర - సింహాచలం: ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ వరాహ లక్ష్మీనృసింహ స్వామి వారి వార్షిక క్యాలెండర్‌ను అనువంశిక ధర్మకర్త అశోక్ గజపతిరాజు తమ నివాసంలోను, భీమిలి నియోజక వర్గం ఎమ్మెల్యే అవంతి శ్రీనివాసరావు, ఆలయ ప్రధాన రాజగోపుం వద్ద ఈఈ శ్రీనివాసరాజు, అధికారులు, పాలకమండలి సభ్యులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆలయ ఏఈఓ నరసింహరాజు, సూపరింటెండెంట్ పిల్లా శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఏపీఆర్ స్కూల్ ప్రిన్సిపాల్‌గా వేణుప్రసాద్

విశాలాంధ్ర - జి.మాడుగుల: మండల కేంద్రంలో ఉన్న ఏపీఆర్ స్కూల్ నూతన ప్రిన్సిపాల్ గా వేణు ప్రసాద్ గురువారం బాధ్యతలు చేపట్టారు. ఆయన అనంతగిరి మండలం గుమ్మకోట ఏపీఆర్ స్కూల్ ప్రిన్సిపాల్‌గా విధులు నిర్వహిస్తూ బదిలీపై జి.మాడుగుల వచ్చారు. విద్యార్థులకు మంచి క్రమశిక్షణతో కూడిన బోధన నేర్పిస్తానని అన్నారు. ఇక్కడ పనిచేస్తున్న ప్రిన్సిపల్ శర్మను హెడ్ ఆఫీస్‌కి బదిలీ చేశారు.

వెంకన్న ఆలయ నిర్మాణానికి భూమిపూజ

విశాలాంధ్ర - పద్మనాభం: టి.నగరపాలెం పంచాయతీ అంబేద్కర్ యస్సీ కాలనీలో 10 లక్షల రూపాయలతో టీటీడీ ఆర్థిక సహాయంతో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి భూమి పూజ జరిగింది. జెడ్పీటీసీ గాడు వెంకటప్పడు, గ్రామ సర్పంచ్ చాయ గౌతమి చంద్రశేఖర్, మాజీ సర్పంచ్ పోట్నూరు రాము, టీడీపీ సీనియర్ నాయకులు తమ్మిన వెంకటరమణ పాత్రుడు, ఎంపీటీసీ సభ్యులు పిల్లా నీలిమ, సన్యాసిరావు సీనియర్ నాయకులు తమ్మిన కనక సింహం ,గ్రామ పెద్దలు గ్రామస్తులు ఆధ్వర్యంలో భూమి పూజ కార్యక్రమం జరిపించారు.

ఉత్తరాంధ్ర క్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర - అనంతగిరి: హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో చిలకలగెడ్డ పంచాయితీలో వారు నిర్వహణలో రెవరెండ్ డేవిడ్ పాల్ ఆధ్వర్యంలో ఉత్తరాంధ్ర క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. వ్యాకోప దేశకులు రెవరెండ్ ఐజాక్ మాట్లాడుతూ జీవితంలో తలపెట్టిన ప్రతి ఒక్క పనిని దేవుని ఆశీస్సులతో విజయవంతం కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో చిలకలగెడ్డ ఎంపీటీసీ తేడా బారికి మితుల, సర్పంచ్ మజ్జి అప్పారావు, ఆశీర్వాదం, మోజెస్ పాల్, ఇమ్మానుయేలు, తిమోతి ప్రకాష్, జాన్ వెస్లీ, మోజేష్పాల్, ఎల్‌బి సురేష్, రవి, జానుబాబు పాల్గొన్నారు.

స్టీల్‌క్లబ్‌లో మెగా కల్చరల్ ఈవెంట్

విశాలాంధ్ర - గాజువాక: ఉక్కునగరం స్టీల్‌క్లబ్‌లో మెగా కల్చరల్ ఈవెంట్ ఈ నెల 31న నిర్వహిస్తున్నట్టు ఎగ్జిక్యూటివ్ కమిటీ ప్రకటించింది. గురువారం క్లబ్ ఆవరణలో కమిటీ విలేకరుల సమావేశం ఏర్పాటు చేసింది. కార్యదర్శి జి.నారాయణ దొర ఆ వివరాలు వెల్లడించారు. ఐక్యత, పారదర్శకత, జవాబుదారితనం తో అభివృద్ధి వైపు అడుగులు వేస్తున్నామన్నారు. ఈ సమావేశంలో జాయింట్ సెక్రటరీ కె.శ్రీనివాస్, కోశాధికారి ఆర్.సత్యనారాయణ, సభ్యులు కుంచె సత్యనారాయణ, ఎన్.వీరాస్వామి, మాజీ సభ్యులు కేవీఎల్ నరసింహం, వీఎన్‌బీ రాజు, ఎల్.రవీంద్ర బాబు తదితరులు పాల్గొన్నారు.

నేటి నుండి హాకీ పోటీలు

విశాలాంధ్ర - నక్కపల్లి: 13 ఉమ్మడి జిల్లా అండర్-19 గర్ల్స్ అండ్ బాయ్స్ హాకీ పోటీలను ఈనెల 29 నుండి నక్కపల్లి బలిరెడ్డి సత్యవతి హాకీ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు యస్.జి.ఎఫ్ అండర్ 19 అనకాపల్లి జిల్లా సెక్రటరీ జి.రాంబాబు గురువారం తెలిపారు. నక్కపల్లి జూనియర్ కళాశాల ఆవరణలో ఈ నెల 30 నుండి జనవరి 1 వరకు నిర్వహిస్తున్నామని అన్నారు.

సామాన్యులకు అందని సబ్ రిజిష్టర్ సేవలు

విశాలాంధ్ర - భీమునిపట్నం: భీమునిపట్నం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం రియల్ ఎస్టేట్ బ్రోకర్ల కార్యాలయంగా మారింది. ఈ కార్యాలయంలో భూముల రిజిస్ట్రేషన్‌కి వచ్చే వారి కన్నా బ్రోకర్లు ఎక్కువగా ఉన్నారు. వారికే ఆ కార్యాలయ సిబ్బంది పనులు చేస్తున్నారు. ప్రజలకి కనీసం సమాధానం కూడా ఇక్కడ కరువైంది. దీంతో ప్రజలు కూడా ఎక్కువగా బ్రోకర్లపైనే ఎక్కువగా ఆధారపడుతున్నారు. బ్రోకర్లు లేకుండా ఇక్కడ నేరుగా ఏ పని జరగటం లేదు. ప్రజలకు అవసరం అయిన స్టాంపులు కూడా ఇక్కడ అందుబాటులో ఉండవు. ఇక్కడ దొరకని స్టాంపులు దగ్గరలో ఉన్న బ్రోకర్ల కార్యాలయాల్లో, బడ్డీ దుకాణాల్లో దొరకటం ఆచ్చర్యం కలిగిస్తుంది. బుధవారం విశాలాంధ్ర భీమునిపట్నం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంను సందర్శించే క్రమంలో ఇక్కడ వాస్తవ పరిస్థితిని చూసి సబ్ రిజిస్ట్రార్ తులసీదాస్‌ను వివరణ కోరుదామని ఆయన్ని పలకరించే ప్రయత్నం చేయగా వీడియో మీటింగ్లో ఉన్నానని లోపలికి వెళ్ళిపోయారు. అప్పటివరకు ఆయన రియల్ ఎస్టేట్ బ్రోకర్లతో నవ్వుతూ మాట్లాడారు. మీడియా అన గానే మాట్లాడుకుండా లోపలికి వెళ్లిపో వడం కొసమెరుపు. పైగా ఆయన సీట్ పక్కన సోఫాలో రియల్ వ్యాపారులు కూర్చుని ఉండటం విస్మయాన్ని కలిగి స్తుంది. ఇతరులు లోపలికి రావడం నిబంధనలకు విరుద్ధం అని చెప్పే సిబ్బంది బ్రోకర్లకు ఈ నిబంధనలు వర్తించవా అని పలు వురు ప్రశ్నిస్తున్నారు. రియల్ వ్యాపా రులు ఇచ్చే మామూళ్ల కోసం నిబంధనలు పక్కన పెట్టారు అనే విమర్శలు ఉన్నాయి. ఇప్పటికైనా ఇక్కడ నేరుగా ప్రజలకు సేవలు అందించాలని పలువురు కోరుతున్నారు.

నేరుగా అర్హుల చెంతకే సంక్షేమ పథకాలు

ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి

విశాలాంధ్ర - చింతపల్లి: గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం కొత్తపాలెం పంచాయతీలో నేటితో (గురువారం) వంద రోజులు పూర్తిచేసుకోవడం సంతోషకరంగా ఉందని వైసీపీ అల్లూరి జిల్లా అధ్యక్షురాలు, పాడేరు శాసనసభ్యురాలు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి అన్నారు. స్థానిక సర్పంచ్ వనగల సోమరత్నం ఆధ్వర్యంలో సచివాలయం -2 పరిధిలోని గ్రామాలలో పలు గడపలను సందర్శించి పథకాలపై ఆరా తీశారు. ఎంపీపీ కోరాబు అనూష దేవి, రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ సభ్యుడు టి.నర్సింగ రావు, వైస్ ఎంపీపీ గోపీనాయక శారద, జెడ్పీటీసీ సభ్యుడు పోతురాజు బాలయ్య, పార్టీ మండల అధ్యక్షుడు మోరి రవిలతో కలిసి గడపగడపకూ తిరిగారు. ఆర్థికపరమైన ఇబ్బందులను అధిగమించి సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి వాటి పరిస్కారానికి కూడా కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ కె.సీతారాం, ఎంపీటీసీ సభ్యురాలు మఠం రాజులమ్మ, చౌడుపల్లి ఎంపీటీసీ సభ్యురాలు మీనా కుమారి, మండల కో ఆప్షన్ సభ్యుడు షేక్ నాజర్ వలి, కొత్తపాలెం కన్వీనర్ వనగల బెన్నిబాబు, మాజీ సర్పంచ్ కిట్టంగి రాంబాబు, ఎంపీడీవో లాలం సీతయ్య, ఎంఈఓ పనసల ప్రసాద్ పాల్గొన్నారు.

నేరాల నియంత్రణకు పోలీసు శాఖ కృషి: ఎస్పీ

విశాలాంధ్ర - పాడేరు: అల్లూరి సీతారామరాజు జిల్లా పరిధిలో ఈ ఏడాదిలో నేరాల నియంత్రణకు పోలీసు శాఖ తీవ్రంగా కృషి చేసిందని, గతేడాది కంటే ఈ ఏడాది క్రైమ్ రేట్ 27.5 శాతం తగ్గిందని ఎస్ పి సతీష్ కుమార్ అన్నారు. పోలీసు కాన్ఫరెన్స్ హాలులో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పాడేరు సిఐ బి.సుధాకర్, సిఐ (స్పెషల్ బ్రాంచ్) హిమగిరితో కలసి వార్షిక నేర నివేదిక విషయాలు తెలియజేశారు. 339 గంజాయి స్మగ్లింగ్ కేసుల్లో 56,255.5 కేజీల గంజాయి సీజ్ చేయడంతో పాటు 794 మంది ముద్దాయిలని అరెస్ట్ చేయడం జరిగిందన్నారు. 2021లో 3 హత్యలు జరగ్గా, ఈ ఏడాది ఒక హత్య జరిగిందని, ఐదుగురు మావోయిస్ట్ లీడర్లను, 16 మంది మిలిసియా సభ్యులను అరెస్టు చేశామని, 38 మంది మావోయిస్ట్ కొరియర్స్‌పై బైండ్‌ఓవర్ కేసులను నమోదు చేసామని తెలిపారు. 43 మంది మావోయిస్టులు, 63 మంది మిలీషియా సభ్యులు పోలీసుల ఎదుట లొంగిపోయారని, 6 చోట్ల మావోయిస్టు డంప్‌లను రికవరీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కిరణ్ కుమార్, ఎస్‌ఐలు లక్ష్మణరావు, రంజిత్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

బాధ్యత గల ప్రభుత్వం మాది

డిప్యూటీ సీఎం బూడి

విశాలాంధ్ర - కె.కోటపాడు: ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చడంలోను పథకాలు అమలు చేసి , వాటిని సక్రమంగా అర్హులకు అందాయా లేదా అని తెలుసుకునే బాధ్యత గల ప్రభుత్వం తమదని డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు అన్నారు. మండలంలోని సూర్రెడ్డి పాలెం గ్రామంలో ఏర్పాటు చేసిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. సచివాలయం పరిధిలోని గ్రామాలకు జల్ జీవన్ మిషన్ ద్వారా 52 లక్షలు మంజూరు చేసి ప్రతి ఇంటికి కుళాయిలు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. అంతర్గత సిసి రోడ్లు, సిసి డ్రైన్లు ఏర్పాటుకు ప్రతిపాదనలు స్వీకరించి పూర్తి నాణ్యతతో రోడ్ల నిర్మాణం జరగాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ అనూరాధ, ఎంపిపి రెడ్డి జగన్ మోహన్, మండల అధికారులు గ్రామ సర్పంచులు, అధికారులు వైసీపీ శ్రేణులు పాల్గొన్నారు.

30న దళితుల సమరభేరి ర్యాలీ

విశాలాంధ్ర - పాయకరావుపేట: ఈనెల 30వ తేదీన అనకాపల్లిలో జరిగే దళితుల సమరభేరి ర్యాలీకి జిల్లాలోని దళితులంతా తరలి రావాలని టీడీపీ అనకాపల్లి జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి పల్లా విలియం కేరి పిలుపునిచ్చారు. స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ రాష్ట్రంలో దళితులపై దాడులు, హత్యలు, అత్యాచారాలు, ధమనకాండలు పెరిగి పోయాయ న్నారు. సబ్‌ప్లాన్ నిధులు దారిమళ్లించారన్నారు. దళితు లంతా పాల్గొని సమరభేరి ర్యాలీని విజయవంతం చేయాలని కోరారు.

ట్రైఫెడ్ ప్రాంతీయ కార్యాలయంను ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర - సీలేరు: ట్రైఫెడ్ ప్రాంతీయ కార్యాలయాన్ని విశాఖ నగరంలో ఏర్పాటు చేయాలని విశాఖ పట్నం పర్యటనకు వచ్చిన ట్రైఫెడ్ కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రిత్వశాఖ చైర్మన్ రామ్‌సిన్హ్‌రత్వాను కోరడం జరిగిందని భారతీయ ఆదివాసుల సమాఖ్య ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు గడుతూరి రాంగోపాల్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర గిరిజన వ్యవహారాలు మంత్రిత్వశాఖ, మినిస్ట్రీ ఆఫ్ ఫుడ్ ప్రాసెసింగ్ ఇండస్ట్రీస్ భాగస్వామ్యంతో ప్రతీ రాష్ట్రంలో ఏర్పాటు చేయబోతున్న ట్రైఫుడ్ పార్కులలో ఒకటి లంబ సింగి, తాజంగి, మరొకటి మన్యం జిల్లా పార్వతీపురంలో ఏర్పాటు చేయాలని కోరడం జరిగిందన్నారు. ట్రైఫెడ్ ప్రాంతీయ కార్యాలయం ప్రస్తుతం హైదరాబాద్ కేంద్రంగా పని చేస్తుందని విశాఖ నగరంలో ఏర్పాటు చేయాలని కోరారు.

ఆక్రమణలు తొలగింపు

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: నగరంలో పలుచోట్ల ఫుట్‌పాత్‌లు ఆక్రమించి వ్యాపారాలు సాగిస్తున్న నేపథ్యంలో ట్రాఫిక్‌కు తీవ్ర ఇబ్బందికరంగా మారిన రోడ్లను గుర్తించి ఫుట్ పాత్‌లపై ఉన్న ఆక్రమణలను టౌన్ ప్లానింగ్ అధికారులు తొలగిస్తున్నారు. అందులో భాగంగా గురువారం ఎంవీపీ కాలనీ సమతా కాలేజ్ రోడ్డులో ఆక్రమణలను ఏసీపీ వెంకటేశ్వరరావు సారధ్యంలో టిపిఎస్‌లు ప్రమీల రాణి, తేజ, పలువురు చైన్ మెన్‌లు, సిబ్బందితో తొలగించారు.

వెదురువాడలో ఇంటింటికీ కొళాయిలు

విశాలాంధ్ర - అచ్యుతాపురం: వెదురు వాడలో ఇంటింటికీ కొళాయిలు ఏర్పాటు చేయనున్నట్లు సర్పంచ్ కొయ్య శ్రీనివాస్ తెలిపారు. జల్ జీవన్ మిషన్‌లో వెదురువాడ గ్రామం ఎంపికైనట్లు ఆయన తెలిపారు. మరిడిమాంబ ఆలయం వద్ద బోర్ వేసారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పుర్రె వరలక్ష్మి శ్రీనువాసరావు, ఏఈ శ్రీనివాస్, వైస్ సర్పంచ్ సత్యనారాయణ, కొయ్య మహాలక్ష్మినాయుడు, బాబుజీ, శ్రీను, రమణ, దమ్ము, కన్నబాబు తదితరులు పాల్గొన్నారు.

వలంటీర్లు, కన్వీనర్ల సేవలు భేష్

విశాలాంధ్ర - దుంబ్రిగూడ: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెడుతూ అమలుపరుస్తున్న పలు సంక్షేమ పథకాలను ప్రజలకు అందివ్వడంలో వాలంటీర్లు, కన్వీనర్ల సేవలు అమోఘమని అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ కొనియాడారు. గురువారం మండలంలోని అరకు సంత బయలు గ్రామంలో వాలంటీర్లు కన్వీనర్లకు సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం అమలు పరుస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన లబ్ధిదారులకు అందివ్వడంలో బాధ్యతగా వ్యవహరించే వాలంటీర్లు, కన్వీనర్ల విధుల విధానానికి రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి యోచన బేస్ అన్నారు. ఈ కార్యక్రమంలో అరకు నియోజకవర్గ మార్కెటింగ్ యాడ్ చైర్మన్ రాజా రమేష్, జడ్పిటిసి జానకమ్మ ఎంపీపీ ఈశ్వరి తదితరులు పాల్గొన్నారు.

గిరి వ్యాధిగ్రస్తుల నుండి రక్తపూత సేకరించాలి

జిల్లా వైద్య అధికారి జమల్ భాష

విశాలాంధ్ర - దుంబ్రిగూడ: దుంబ్రిగూడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి జమల్ భాష ఆకస్మిక తనిఖీ చేశారు. బర్త్ వేయిటింగ్ హోమ్‌ను సందర్శించి సుఖ ప్రసవాలు అధికంగా జరుపుతున్నందున సంతృప్తి వ్యక్తం చేశారు. పి.హెచ్.సి పరిధిలో జ్వరం లక్షణాలతో బాధపడుతున్న రోగులను గుర్తించి వారినుండి రక్తపూతలను సేకరించాలని అన్నారు. ఆర్.సి.హెచ్ పోర్టల్లో వివరాలను విధిగా నమోదు చేయాలన్నారు. విద్యార్థినులకు పౌష్టికాహారం గూర్చి, పరిసరాల పరిశుభ్రత గూర్చి వివరించా లన్నారు. ఈ కార్యక్రమంలో పి.హెచ్.సి వైద్యాధికారులు డా. ప్రేమ, డా. రాంబాబు, పాడేరు ఎపిడమిక్ సెల్ ఆరోగ్య విస్తరణ అధికారి గుల్లేలి సింహాద్రి, జిల్లా టి.బి శాఖ అధికారి వి.కిరణ్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

సీఐటీయూ రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయాలి

విశాలాంధ్ర - తగరపువలస: భీమవరంలో జనవరి 2,3,4 తేదీల్లో జరిగే రాష్ట్ర సిఐటియు మహాసభలు జయప్రదం చేయాలని భీమిలి జోన్ సిఐటియు కమిటీ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ చేపట్టారు. కార్మిక చైతన్య యాత్ర జాత శ్రీకాకుళం, విజయనగరం మీదగా తగరపువలస విచ్చేయగా వెంకటరమణ మెట్ట బైపాస్ రోడ్డు వద్ద స్వాగతం పలికారు. సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్ నరసింగరావు, శ్రీకాకుళం కార్యదర్శి అమ్మి నాయుడు, విజయనగరం కార్యదర్శి సురేష్‌లకు ఘన స్వాగతం పలికారు. ఈ బైక్ ర్యాలీలో ఆర్‌ఎస్‌ఎన్ మూర్తి, రవ్వ నర్సింగరావు, ఎస్.అప్పలనాయుడు, నేలతి రాము, ముద్దాడ రాము, ఆటో మూర్తి, రేసు నరసింగ రావు, కొత్తరెడ్డి అప్పుకొండ, పోలయ్య, సత్యనారాయణ, వెంకట్, ఇంటి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ రంగ బ్యాంకులతోనే ఆర్థిక భరోసా

విశాలాంధ్ర - కూర్మన్న పాలెం: ప్రభుత్వ రంగ బ్యాంకుల తోనే ఆర్థిక భరోసా ఉంటుందని విశాఖ గ్రామీణ వికాస్ బ్యాంక్ చీఫ్ మేనేజర్ లక్ష్మి ప్రసన్న అన్నారు. గ్రామీణ వికాస్ బ్యాంక్ బ్రాంచ్ వారి నేతృత్వంలో గ్రామసభను గురు వారం వడ్ల పూడి సి.సి.ద్యూ.సీలో ప్రజలకు సైబల్ నేరగాళ్లు చేస్తున్న మోసాలపై అవగాహన కల్పించారు. సైబర్ నేరాలపై మ్యాజిక్ షో ద్వారా ప్రజలకు అర్థమయ్యే రీతిలో కళా ప్రదర్శన నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో నాబార్డు డీడీఎం శ్రీనివాసరావు, నోడల్ ఆఫీసర్ శివ, ఫీల్డ్ ఆఫీసర్లు యశ్వంత్, మ్యాజిక్ షో బృందం వై.వెంకటేశ్వరరావు, రామలింగయ్య పాల్గొన్నారు.

ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే చర్యలు

విశాలాంధ్ర - హుకుంపేట: మండల కేంద్రంలో గిరిజనేతరులు బినామీ పేర్లుతో ప్రభుత్వ భూములు ఆక్రమించి నిర్మాణాలు చేస్తే తగు చర్యలు తప్పవని స్థానిక వీఆర్వో కొండబాబు హెచ్చరించారు. గురువారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఆక్రమించిన స్థలాలలో రెవెన్యూ శాఖ నుండి ప్రభుత్వ బోర్డులు ఏర్పాటు చేస్తామని అన్నారు. మండల కేంద్రంలో అక్రమంగా చేపడుతున్న నిర్మాణాలను నిలిపివేయాలని అన్నారు. అధికారులు ఇచ్చిన ఆధారాలు ఏమైనా ఉంటే వాటితో తహశీల్దార్ కార్యాలయానికి హాజరై వివరణ ఇవ్వాలని ఆయన తెలిపారు.

ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

విశాలాంధ్ర - నాతవరం: జనవరి నెలలో నాతవరం మండలంలో నిర్వహించే ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టీడీపీ మండల అధ్యక్షులు నందిపల్లి వెంకటరమణ కోరారు. గురువారం నాతవరం మండలం చినగొలుగొండపేటలో జరిగిన టీడీపీ మండల స్థాయి విస్తృత స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో జరుగుతున్న వైసిపి నియంత పాలనను ప్రజల్లోకి తీసుకువెళ్లటమే ఈ కార్యక్రమ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా టీడీపీ ఉపాధ్యక్షులు, మాజీ జడ్పీటీసీ కరక సత్యనారాయణ, మాజీ తాండవ చైర్మన్ పారుపల్లి కొండబాబు, మాజీ మార్కెట్ కమిటీ అధ్యక్షులు లాలం అబ్బారావు, మాజీ ఎంపీపీలు సింగంపల్లి సన్యాసి దేముడు, నేతల విజయ్ కుమార్,మండల తెలుగు మహిళ అధ్యక్షురాలు ఇనపసపల సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

బోరు పనులు ప్రారంభించిన కౌన్సిలర్

విశాలాంధ్ర -యలమంచిలి: పట్టణంలో గురువారం ఎర్రవరం గ్రామం రుద్ర భూమిలో బోరింగ్ పనులను కౌన్సిలర్ పిట్టా సత్తిబాబు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సియ్యాద్రి శ్రీనివాస్, అప్పికొండ నాగేశ్వరావు, సారంగి బాబురావు,సేనాపతి బాబురావు పాల్గొన్నారు.

జనవరి 2 నుంచి నిరవదిక దీక్ష



విశాలాంధ్ర - మాకవరపాలెం: కాపు సంక్షేమ సేన వ్యవస్థాపకులు, మాజీ మంత్రి చేగొండి హరిరామజోగయ్య కాపు రిజర్వేషన్ల కోసం జనవరి 2వ తేదీ నుంచి నిరవదిక నిరాహారదీక్ష చేపడుతున్నారని అనకాపల్లి జిల్లా కాపు సంక్షేమ సేన అధ్యక్షులు నగిశెట్టి గంగబాబు తెలిపారు. గురువారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ రామజోగయ్య కాపుల కొరకు ఇచ్చిన 5 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని కోరుతూ 86 ఏళ్ల వయస్సులో ఇంత సాహసోపేతంగా తీసుకున్న నిర్ణయానికి అనకాపల్లి సంక్షేమ సేవ సంఘీభావం ప్రకటిస్తున్నట్లు ఆయన తెలిపారు.

VMRDA విశాఖపట్నం మహానగర ప్రాంత అభివృద్ధి సంస్థ
పత్రికా ప్రకటన
Online No.1167/0055/LP/VMRDA/2022, తేది.26-12-2022
ఇందుమూలముగా యావన్మందికి తెలియచేయునదేమనగా M/s Raghav Bhoomatha Developers Rep.by its Managing Partner Sri Yelamanchi Venkata Ratnam వారు, రేవిడ గ్రామం, పద్మనాభం మండలం, విశాఖపట్నం జిల్లా వందలి సర్వే సంఖ్య 49లో ఎకరములు 7.9422 సెంట్లు గల భూమికి లే-అవుట్ అనుమతి నిమిత్తము దరఖాస్తు చేసియున్నారు. సదరు దరఖాస్తు ఈ కార్యాలయం ఫైల్ ఆన్‌లైన్ నెం. 1167/0055/LP/VMRDA/2022 నందు పరిశీలన నిమిత్తమైయున్నది.
కావున పైన తెలిపిన లే అవుట్ అనుమతి నిమిత్తమై ఎవరికైనను అభ్యంతరములు / సలహాలు కలిగియున్న యెడల ఈ ప్రకటన జారీచేసిన తేదీ నుండి 7 రోజులలోపు వి.ఎం.ఆర్.డి.ఏ కార్యాలయమునకు వ్రాతపూర్వకముగా తెలియచేయవలెను. లేని యెడల ఎట్టి అభ్యంతరములు / సలహాలు లేవని భావించి సదరు దరఖాస్తుపై తదుపరి చర్య తీసుకొనబడునని తెలియచేయుటమైనది.
సం/- మెట్రోపాలిటన్ కమీషనర్, వి.ఎం.ఆర్.డి.ఏ

ఉక్కు ప్రజా కార్మిక గర్జనను జయప్రదం చేయండి

విశాలాంధ్ర - కూర్మన్నపాలెం: జనవరి 27న ఉక్కు ప్రజా కార్మిక గర్జనను జయప్రదం చేయాలని విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ప్రతినిధులు విశాఖ తెలుగుదేశం పార్లమెంటరీ అధ్యక్షుడు మాజీ శాసనసభ్యులు పల్లా శ్రీనివాస్‌రావును కోరారు. ఈ సభలో పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు పాల్గొనే విధంగా వారిని అభ్యర్థించడానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రసాదుల శ్రీనివాస్, విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ప్రతినిధులు డి ఆదినారాయణ, జె.అయోధ్యరామ్, విళ్ళ రామ్మోహన్ కుమార్, పంచదారల ఉగ్రం తదితరులు పాల్గొన్నారు.

సీసీ డ్రైనేజీ నిర్మాణానికి భూమి పూజ

విశాలాంధ్ర - పరవాడ: మండలంలోని గొర్లి వానిపాలెం పంచాయితీ పరిధి చింతల గొర్లవానిపాలెంలో రామాలయం వద్ద నుంచి తురక గెడ్డ మధుం వరకు రూ.7లక్షలతో తలపెట్టిన సీసీ డ్రైనేజీ నిర్మాణానికి వైసీపీ రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షుడు గొర్లి గోపాలకృష్ణ గురువారం భూమి పూజ చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో సమస్యలు గుర్తించి వాటిని పరిష్కరించేందుకు ప్రతి సచివాలయ పరిధిలో 20 లక్షలు ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ గొర్లి ఎరికినాయుడు వరలక్ష్మి, ఉప సర్పంచ్ గొర్లి రామారావు, వార్డు మెంబర్లు పైల మాధురి, పోలిరెడ్డి అప్పారావు, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

చిత్ర సీమ సినీ లెజెండ్స్‌ని కోల్పోయింది

విశాలాంధ్ర -గోపాలపట్నం: గ్రేటర్ విశాఖ తెలుగు 2022 సంవత్సరం కొద్ది నెలల్లో తేడాలో సినీ లెజెండ్స్‌ని కోల్పోయిందని, మొన్న రెబల్ స్టార్ కృష్ణంరాజు చనిపోయి రెండు నెలలు కాలేదు మరొక స్టార్ హీరో కృష్ణ ఆ తరువాత నవరస నటసార్వభౌమ సత్యనారాయణ, అలాగే మొన్న క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా ఐదు దశాబ్దాలు పాటు నటించి మెప్పించిన చలపతిరావు కూడా చనిపోవడం చలనచిత్ర రంగానికి తీరని లోటు అని గోపాలపట్నం కళాసేవాపీఠం వ్యవస్థాపకులు నందవరపు సోములు అన్నారు. గ్రేటర్ విశాఖ సిటీ గోపాలపట్నంలో గోపాలపట్నం కళాసేవ పీఠం ఆధ్వర్యంలో ఇటీవలే దివికేగిన హీరో కృష్ణకి, నటశేఖర సత్యనారాయణ, చలపతిరావులకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ గౌరవ అధ్యక్షులు రాపేటి గంగనాయుడు, కంపర కనకరాజు, గౌరవ సలహాదారులు గోరంట్ల సింహాచలం, ఎల్లపు రమణారావు, రామచంద్రరావు, పి.ఆదినారాయణ, శ్రీనివాస్, వెంకట్ పాల్గొన్నారు.

ఫ్లెక్సీలో అంకంరెడ్డి జమీల్ ఫోటోలు లేకపోవడంపై నిరసన

విశాలాంధ్ర - నాతవరం: సిఎం పర్యటన సందర్భంగా నాతవరం వైసిపి నాయకులు వేయించిన ఫ్లెక్సీల్లో దివంగత నేత అంకంరెడ్డి జమీల్ ఫోటోలు లేకపోవడంతో వైసిపి కార్యకర్తలు అభిమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలో నాతవరం మినహా మిగిలిన గ్రామాలు నాయకులు వేయించిన ఫ్లెక్సీలు జమీల్ ఫోటోలు ఉన్నాయని నాతవరం గ్రామం మాజీ ఉపసర్పంచ్ లంక రాజబాబు బుధవారం రాత్రి ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్‌గణేష్ జోక్యం చేసుకోవాలని కోరారు.

గ్రామాభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తా

విశాలాంధ్ర - అచ్యుతాపురం: ప్రభుత్వ పథకాలు గ్రామస్తులకు అందించడంలో అహర్నిశలు పాటుపడ తానని నూతనంగా ఎంపికైన దోసూరు గ్రామ సచివాలయం కన్వీనర్ గొర్లి ప్రసన్న అన్నారు. గురువారం మండల కేంద్రమైన అచ్యుతాపురంలో నిర్వహించిన వార్డు, గ్రామ సచివాలయం కన్వీనర్ల సమావేశంలో ప్రసన్న నియమితులైనట్లు తెలిపారు. తనకు కన్వీనర్‌గా అవకాశం కల్పించిన యలమంచిలి ఎమ్ఎల్ఎ యు.వి.రమణమూర్తిరాజు, మాజీ డిసిసిబి చైర్మెన్ యు.సుకుమారవర్మకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఎమ్‌పిపి కోన సంధ్యలచ్చన్నాయుడు, జెడ్‌పిటిసి లాలం రాంబాబు, కో-జెడ్‌పిటిసి నర్మాల కుమార్, మండల పార్టీ కన్వీనర్ దేశంశెట్టి శంకర్రావుకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

2024 ఎన్నికలకు గృహ సారధులు, కన్వీనర్లే కీలకం

విశాలాంధ్ర - చింతపల్లి : - 2024 ఎన్నికలకు గృహసారథులు, కన్వీనర్లే కీలకమని వైకాపా పాడేరు నియోజకవర్గ పరిశీలకుడు చొక్కాకుల వెంకటరావు, అరకు పార్లమెంట్ సభ్యురాలు గొడ్డేటి మాధవి లు అన్నారు. వైకాపా అధినేత రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఆ పార్టీ అల్లూరి జిల్లా అధ్యక్షురాలు, పాడేరు శాసనసభ్యురాలు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి ప్రారంభించి వంద రోజులు పూర్తి చేసుకున్న శుభ సందర్భాన్ని పురస్కరించుకొని కొత్తపాలెం సచివాలయం 2 ఆవరణలో ఆ పంచాయతీ సర్పంచ్ వనగల సోమరత్నం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వారు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన వారు పార్టీ మండల అధ్యక్షుడు మోరి రవి అధ్యక్షతన నిర్వహించిన సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే సచివాలయ, వాలంటీర్ల వ్యవస్థను తీసుకువచ్చి అర్హులైన ప్రతి ఒక్కరికి పార్టీలకతీతంగా పథకాలను అందిస్తున్న ఏకైక ప్రభుత్వం వైకాపా అన్నారు. పాడేరు నియోజకవర్గ పరిధిలో 97 సచివాలయాలలో 36 సచివాలయాలలో గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించి నేడు వంద రోజులు పూర్తి చేసుకున్న భాగ్యలక్ష్మి అభినందనీయురాలని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ సభ్యులు తమర్భ నర్సింగరావు, ఎంపీపీ కోరాబు అనూష దేవి, జడ్పిటిసి సభ్యుడు పోతురాజు బాలయ్య, వైస్ ఎంపీపీలు గోపి నాయక్ శారద, సాగిన వెంగళరావు, స్థానిక ఎంపిటిసి సభ్యురాలు రాజులమ్మ, డిసిసిబి డైరెక్టర్ కిముడు సీతారాం, మండల కో ఆప్షన్ సభ్యుడు షేక్ నాజర్ వల్లి, అరకు పార్లమెంట్ కార్యదర్శి గుణబాబు, జి మాడుగుల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడు సురబంగి రామకృష్ణ జి.మాడుగుల సర్పంచ్ కిముడు రాంబాబు, లువ్వాసింగి ఎంపిటిసి సభ్యుడు గబ్బాడి సన్యాసి దొర, గ్రామ వాలంటీర్ల మండల అధ్యక్షుడు వేములపూడి పరమేశ్వర రావు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పలుగ్రామాల్లో మేలుకొలుపు కార్యక్రమం

విశాలాంధ్ర - మాకవరపాలెం: ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా గురువారం మాకవరపాలెం మండలం పలు గ్రామాల్లో తెల్లవారుజామున మేలుకొలుపు కార్యక్రమాన్ని నిర్వహించి దేవునికి పూజలు అందించి ఆ దేవుని చిత్రపటాన్ని ఊరేగిస్తూ మేలుకొలుపు కార్యక్రమాన్ని తెల్ల వారుజామున నారాయణరాజుపేట గ్రామంలో నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో నారాయణరాజుపేట వైస్ ప్రెసిడెంట్ లోకిన త్రినాథ్, ఆలయ కమిటీ చైర్మన్, భక్తులు పాల్గొన్నారు.

నేడు అంగన్వాడి పోస్టులకు ఇంటర్వ్యూలు

విశాలాంధ్ర హుకుంపేట: మండలంలోని అంగన్వాడి పోస్టులకు ధరఖాస్తు చేసుకున్న వ్యక్తులు శుక్రవారం పాడేరు సబ్ కలెక్టర్ కార్యలయంలోని ఉదయం 9:30 గంటలకు హాజరు కావాలని ఐసిడిఎస్ సిడిపిఓ బాలచంద్రమణి దేవి తెలిపారు. అంగన్వాడి, మినీ అంగన్వాడి, ఆయా ఖాళీగా ఉన్న పోస్టులకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు.

కల్వర్టుకు ఢీకొని గిరిజనుడు మృతి

విశాలాంధ్ర - ముంచంగిపుట్టు: మండల పరిధిలో గల సుజన కోట పంచాయతీ సుజన పేట గ్రామ నివాసి కరింగియ లైకొన్ (35) అనే గిరిజనుడు మద్యం మత్తులో ద్విచక్ర వాహనాన్ని నడుపుతూ ప్రమాదవసత్తు కల్వర్టుకు ఢీకొని గిరిజనుడు అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి భార్య పోలీసులకు ఫిర్యాదు చేసిన వివరాల ప్రకారం మండలంలో గల సుజనకోట పంచాయతి సుజనపేట గ్రామానికి చెందిన కరింగ్యా లైకోన్(35) తాపీ మేస్త్రి పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. ప్రతిరోజు తాపీ పనికి బైక్‌తో వెళ్లేవాడని, అయితే బుధవారం లైకోన్ కూలి పనికి వెళ్లకుండా ఇంటి వద్దనే ఉండి మద్యం సేవించి మద్యం మత్తులో ఉన్నాడని, మధ్యాహ్నం భోజనం చేసి ద్విచక్ర వాహనంతో బయటకు వెళ్లి వస్తానని ఇంట్లో నుంచి బయలుదేరి వెళ్లగా ఈ ప్రమాదం చోటు చేసుకుందన్నారు. మృతుని భార్య ఫిర్యాదు మేరకు లైకోన్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు మృతదేహాన్ని పోలీసులు అప్పగించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నామని ఎస్సై కె. రవీంద్ర తెలిపారు.

విద్యాభివృద్ధికి జగనన్న పెద్దపీట

విశాలాంధ్ర -పెందుర్తి: రాష్ట్రంలో విద్యాభివృద్ధికి జగనన్న ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని పెందుర్తి ఎమ్మెల్యే అన్నంరెడ్డి ఆదీప్ రాజ్ అన్నారు. సబ్బవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం విద్యార్థులకు ఆయన పంపిణీ చేసారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ తుంపాల అప్పారావు, ఎమ్పిపి బోకం సూర్యకుమారి రామునాయుడు, వైస్ ఎమ్పిపి లు సరగడం ఝాన్సీ లక్ష్మిరాణి రాము, చొక్కాకుల గోవింద్, ఎమ్పిటిసి బైలపూడి దేముడు, మాజీ ఆర్ ఈ సి ఎస్ డైరెక్టర్లు సబ్బవరపు నారాయణమూర్తి, బోకం రామునాయుడు, బి సి సెల్ అధ్యక్షులు కోటాన రాము, స్కూల్ కమిటీ చెర్మెన్, తహశీల్దార్ బి.సత్యనారాయణ, ఎంపీ డి ఓ బి రమేష్ నాయుడు, ఎమ్ ఈ ఓ ఎస్ అప్పలరాజు, ఉన్నతపాఠశాల హెచ్ ఎమ్ చిన్నమ్మాయి పాల్గొన్నారు.

ఎటపాక: గుండాల పెనపల్లి స్కూలులో ట్యాబులను విద్యార్థులకు ప్రజా ప్రతినిధులు చేతుల మీదుగా ట్యాబ్‌లను పంపిణీ చేశారు. ఎటపాక మండలం గుండాల ఎంపీటీసీ పరిధిలోని పినపల్లి హైస్కూల్లో ట్యాబ్‌లను సర్పంచ్ గుండి సీతా లక్ష్మీ ఆధ్వర్యంలో పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ఉబ్బ సుస్మిత, ఎంపీపీ కాక కామేశ్వరి, గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకట రామిరెడ్డి, ఉప సర్పంచ్ తోట శశి కుమార్, ప్రధానోపాధ్యాయులు ఎర్ర గొర్ల నరసింహారావు, కాకాని సురేష్, స్కూల్ టీచర్, పేరెంట్స్ కమిటీ, స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.

రాజవొమ్మంగి: రాజవొమ్మంగి జిల్లాపరిషత్ హై స్కూల్ ఎనిమిదవ తరగతి విద్యార్థులకు బైజుస్ ట్యాబ్‌లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పిఎంసి చైర్మన్ వీరబాబు మాట్లాడుతూ విద్యార్థులు ఈ అవకాశాలను పూర్తిగా ఉపయోగించుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఇతర పిఎంసి సభ్యులు పాల్గొన్నారు.



కొయ్యూరు: విద్యాభివృద్ధికి వైసీపీ ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తోందని జెడ్పీటీసీ వారా నూకరాజు అన్నారు. మండలంలోని డౌనూరు గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో 8వ తరగతి విద్యార్థులకు ప్రభుత్వం పంపిణీ చేసిన బైజూస్ కంటెంట్‌తో కూడిన ట్యాబ్‌లను స్థానిక సర్పంచ్ పొట్టిక భవాని, ఎంపీటీసీ బిడిజాన అప్పారావులతో కలిసి జెడ్పీటీసీ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైసీపీ నేతలు పోతురాజు, సురేష్ పట్నాయక్, హెచ్ఎం ప్రభుదాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉచిత రేషన్ పొడిగింపు

విశాలాంధ్ర - రావికమతం: తెల్ల రేషన్ కార్డులు ఉన్న వారం దరికీ నెలా నెలా ఉచితంగా పంపిణీ చేసే బియ్యం పథకాన్ని కెంద్ర ప్రభుత్వం మరో ఏడాది పొడిగించడం పట్ల ప్రధానికి బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు గల్లా రాజేశ్వరరావు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా రావికమతం 1 నెంబరు రేషన్ దుకాణంలో బియ్యం పథకం పంపిణీ విధానాన్ని పరిశీలించారు. 2023 డిసెంబరు వరకు ఉచితంగా ఆహార ధాన్యాలు అందజేయాలని నిర్ణయించడం అభినందనీయమని పేర్కొన్నారు.

విశాఖలో పెరుగుతున్న క్రైమ్ రేట్

పోలీస్ కమిషనర్ శ్రీకాంత్

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: విశాఖలో శాంతిభద్రతలతో పాటు క్రైమ్ రేటు పెరిగిందని అందుకు తగ్గట్టుగానే పోలీసులు నిరంతరం అప్రమత్తమై నియంత్రణ కోసం ప్రత్యేక పర్యవేక్షణ చేస్తున్నామని నగర పోలీస్ కమిషనర్ సిహెచ్ శ్రీకాంత్ వెల్లడించారు. గురువారం మధ్యాహ్నం పోలీస్ కాన్ఫరెన్స్ హాల్లో ఏడాది నేర సమీక్షపై మీడియా సమావేశంలో సీపీ మాట్లాడారు. సిబ్బంది సంఖ్య తక్కువగానే ఉన్నప్పటికీ వివిధ కేసుల్లో పురోగతి సాధించామని నగర పోలీస్ కమిషనర్ సీహెచ్ శ్రీకాంత్ తెలిపారు. ఇతర రాష్ట్రాలకు వెళ్లి నిందితుల్ని రప్పించగలిగామని, నేషనల్ పేమెంట్ సిస్టమ్‌లోనూ, రిజర్వు బ్యాంకు తీసుకునే చర్య ల్లోనూ తాము భాగస్వామ్యం కావడం సంతోషంగా ఉందన్నారు. అందమైన విశాఖను చూసేందుకు వచ్చే పర్యాటకుల కోసం నగరంలో ప్రత్యేకంగా టూరిజం పోలీస్ స్టేషన్‌ను ఏర్పాటు చేయనున్నట్టు సీపీ తెలిపారు. 2023లో మరింత పకడ్బందీగా వ్యవహరించి వాటి నియంత్రణకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. రౌడీషీటర్లకు చెక్ పెట్టడం, మహిళా భద్రత, డ్రగ్స్ అక్రమ రవాణా, రోడ్డు ప్రమాదాల్ని నివారించడం, జాతీయ సదస్సులు, డ్రౌనింగ్ డెత్స్, డయల్ 100/112, ప్రాపర్టీ అఫెన్సెస్ విషయంలో కచ్చితంగా పురోగతి సాధిస్తామన్నారు. ఈ సమావేశంలో డిసిపిలు, ఏసీపీలు పాల్గొన్నారు.

కాఫీ రైతులకు గిట్టుబాటు ధరలు అందించడమే లక్ష్యం

కలెక్టర్ సుమిత్ కుమార్

విశాలాంధ్ర - పాడేరు: కాఫీ రైతులకు గిట్టుబాటు ధరలు అందించడమే లక్ష్యంగా పని చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. కలెక్టర్ కార్యాలయపు సమావేశ మందిరంలో జి.కె. వీధి, చింతపల్లి, పాడేరు, జి.మాడుగుల మండలాల ఎఈఓలు, హార్టీకల్చర్ కన్సల్టెంట్లు, కాఫీ లైజన్ వర్కర్లతో గురువారం సమావేశం నిర్వహించి మాట్లాడారు. వారపు సంతల్లో కాఫీ లైజన్ వర్కర్లు పర్యటించి తక్కువ ధరకు కాఫీ కొనుగోలు చేసే దళారీలను, మధ్యవర్తులను నిరోధించాలని ఆదేశించారు. లైజన్ వర్కర్లు సంతల్లో పర్యటించకుండా అలసత్వం ప్రదర్శిస్తే ఉద్యోగాల నుండి తొలగిస్తామని హెచ్చరించారు. సంతల్లో ఉదయం నుండి మధ్యాహ్నం వరకు పర్యటించక పోతే జీతం కట్ చేస్తామని చెప్పారు. రైతులకు కాఫీ క్రయ విక్రయాలపై అవగాహన కల్పించాలని సూచించారు. కాఫీ సిబ్బంది క్షేత్ర స్థాయిలో పర్యటించి కాఫీ రైతుల వివరాలు, కాఫీ పంట దిగుబడులు రిజిష్టర్లులో నమోదు చేయాలని స్పష్టం చేసారు. పార్చిమెంట్ కాఫీకి రూ.290లు, చెర్రీకి రూ.180లు, ఫ్రూటికి రూ.50లు రైతుకు అందాలని అన్నారు. ఈ సమావేశంలో కాఫీ ఎఇఓ అప్పలనాయుడు, కాఫీ కన్సల్టెంట్లు, ఎఇఓలు, లైజన్ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

అవంతి కళాశాలలో జాతీయ సాంకేతిక ప్రదర్శన

విశాలాంధ్ర - మాకవరపాలెం: స్థానిక అవంతి కళాశాలలో సృజన 2కె 22 పేరుతో రెండు రోజుల పాటు సాంకేతిక నమూనాల ప్రదర్శన నిర్వహిం చారు. విశాఖపట్నం గవర్నమెంట్ కెమికల్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కెవి.రమణ మాట్లాడుతూ విద్యార్థులలో లాజికల్ రీజనింగ్, అర్థమెటిక్, మ్యాథమెటిక్స్ నందు ప్రావీణ్యం సాధించడం ద్వారా పిల్లల్లో సాంకేతిక నైపుణ్యాన్ని వెలికి తీయవచ్చునని తెలిపారు.అవంతి పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థిని విద్యార్థులు సుమారు 40 సాంకేతిక నమూనాలను ప్రదర్శనలో ఉంచారు. అలాగే సుమారు 15 పాఠశాలల నుంచి 1200 మంది విద్యార్థులు ఆయా పాఠశాల నుండి 70 సాంకేతిక నమూనాలు ప్రదర్శనలో ఉంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాంకో సిమెంట్ డిప్యూటీ జనరల్ మేనేజర్ సిహెచ్.సుబ్బారావు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.మోహనరావు, పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్.ప్రసాదరావు, కన్వీనర్ డాక్టర్ ఇ.గోవింద, ప్లేస్మెంట్ ఆఫీసర్ డాక్టర్ టి.శ్రీనివాస రావు, వివిధ శాఖాధిపతులు, అధ్యాపకులు, ఏఒ డానియల్‌రాజు, ఆఫీసు సిబ్బంది పాల్గొన్నారు.

జనవరి 26 నుండి గ్రామాల్లో పాదయాత్రలు

విశాలాంధ్ర - పాయకరావుపేట: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా వచ్చే ఏడాది జనవరి 26 నుండి మార్చి 26 వరకు రాష్ట్రంలోని అన్ని గ్రామాల్లో చేయి చేయి కలుపుదాం, కాంగ్రెస్ పార్టీని బలపరుద్దాం అనే నినాదంతో పాదయాత్రలు చేపట్టనున్నట్లు పీసీసీ అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు వెల్లడించారు. ఉత్తరాంధ్ర పర్యటనలో భాగంగా విశాఖపట్నం నుండి కాకినాడ వెళ్తున్న గిడుగు రుద్రరాజుకు పాయకరావుపేట జాతీయ రహదారి వైజంక్షన్ వద్ద పీసీసీ ఉపాధ్యక్షుడు జగతా శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. పూలదండలు, శాలువాలు వేసి ఘనంగా సన్మానించారు. అనం తరం గిడుగు రుద్రరాజు మాట్లాడుతూ రాష్ట్రంలో 1.60 లక్షల పెన్షన్లు రద్దు చేయడం దారుణమన్నారు. రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేసే నాధుడే కరువయ్యారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీకి పాయకరావుపేట బలమైన నియోజవర్గం అని, రాబోయే ఎన్నికల్లో పార్టీ అభ్యర్థికి కృషి చేయాలని స్థానిక నాయకులకు సూచించారు. ఈకార్యక్రమంలో పార్టీ కోఆర్డినేషన్ సభ్యులు రుత్తల శ్రీరామమూర్తి, జిల్లా కార్యదర్శి దగ్గుపల్లి బాలరాజు, తాళ్ళూరి విజయ్‌కుమార్, పోలవరపు అప్పలరాజు, ప్రగడ చక్రి, నాగరాజు, గారా పావని పాల్గొన్నారు.

సామాజిక బాధ్యత నిధులతో ఎలక్ట్రో స్టీల్ మహిళా సాధికారత

విశాలాంధ్ర - విశాఖపట్నం: భారతదేశంలో అగ్రగామిగా ఉన్న ఎలక్ట్రోస్టీల్ క్యాస్టింగ్స్ లిమిటెడ్ (ఈసీఎల్) తన కార్పొరేట్ సామాజిక బాధ్యత కార్యక్రమం కింద నైపుణ్యాభివృద్ధి కేంద్రం నెలకొల్పి మహిళలలో సాధికారత నెలకొల్పుతుందని చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ సురేష్ ఖండేల్వాల్ తెలిపారు. శ్రీకాళహస్తి పరిసర గ్రామాల్లో నివసించే మహిళల కోసం టైలరింగ్ అండ్ ఫ్యాషన్ డిజైనింగ్‌లో 100 రోజుల పాటు నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు, శ్రీకాళహస్తికి చెందిన సిటిజెన్స్ వెల్ఫేర్ ఫోరమ్ సంస్థకు చెందిన వృత్తినిపుణులైన శిక్షకులు మహిళలకు శిక్షణ అందిస్తున్నారని అన్నారు. దుస్తులు కుట్టడం ద్వారా నెలకు రూ.15,000 నుంచి రూ.18,000 దాకా పొందగలుగు తున్నారని, తద్వారా కుటుంబ ఆదాయానికి చేదోడుగా ఉండగలుగుతున్నారని అన్నారు. శ్రీకాళహస్తిలోని కంపెనీ ప్రాంగణంలో అవసరమైన మౌలిక సదుపాయాలు, కుట్టు యంత్రాలతో నైపుణ్యాభివృద్ధి కేంద్రం అభివృద్ధి చేయబడి సమీప గ్రామాల నుండి 30 మంది మహిళలు రెగ్యులర్ బ్యాచ్‌గా హాజరవుతున్నారని తెలిపారు. 2022లో మొదటి బ్యాచ్ నుండి కొంతమంది విజయవంతమైన అభ్యర్థులకు స్వీయ-సాధికారత కోసం కుట్టు మిషన్లు కూడా అందిస్తున్నట్టు తెలిపారు. నైపుణ్యం, సాధికారత, ఆత్మవిశ్వాసం కలిగిన మహిళల బ్యాచ్‌లను రూపొందిస్తూ ఏడాది పొడవునా నిరంతర చొరవగా ఈ శిక్షణకు ప్రణాళిక రూపొందించామన్నారు. "కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీకి ఎలక్ట్రోస్టీల్‌లో సుదీర్ఘ చరిత్ర ఉందని, సాంకేతికత, ఆవిష్కరణల మార్గదర్శక సంస్థగా మాత్రమే కాకుండా, "సంరక్షణ వహించే సాంకేతికత" అనే మంత్రాన్ని కొనసాగించే కంపెనీగా ఒక సముచిత స్థానాన్ని సృష్టించుకున్నామని పేర్కొన్నారు.

కోవిడ్ బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర - రంపచోడవరం: మండలంలోని వివిధ శాఖల అధికారులు వివిధ గ్రామాలలో మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయుటకు కృషి చేయాలని రంపచోడవరం మండల పరిషత్ అధ్యక్షురాలు బంధం శ్రీదేవి పేర్కొన్నారు. గురువారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీటీసీలు, సర్పంచులు, వివిధ శాఖలకు సంబంధించిన అధికారులతో మండల సర్వసభ్య సమావేశం బంధం శ్రీదేవి అధ్యక్షతన నిర్వహిం చారు. ఏజెన్సీలోని ప్రజలందరూ కోవిడ్ బారిన పడకుండా మాస్కులు, సోషల్ డిస్టెన్స్ ఎప్పటి కప్పుడు చేతులు సబ్బుతో పరిశుభ్రపరచు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పండ వెంకటలక్ష్మి, వైస్ ఎంపీపీలు కొమ్మిశెట్టి బాలకృష్ణ, పండ కుమారి, ఎంపీడీవో ఎం వి ఆర్ కుమార్ బాబు, జీసిసి డివిజనల్ మేనేజర్ పార్వతీశ్వరరావు, వ్యవసాయ శాఖ అధికారులు కె. లక్ష్మణరావు, యన్.రమేష్, డాక్టర్ నరేష్, సిడిపిఓ సంధ్యారాణి, మండల విద్యాశాఖ అధికారి కె వి సత్యనారాయణ దొర, డి ఎల్ పి ఓ. జాన్ విల్టన్ పాల్గొన్నారు.

గొర్రెలకు, మేకలకు వ్యాధి నివారణ టీకాలు

విశాలాంధ్ర - పద్మనాభం: వెంకటాపురం రేవిడి పంచాయతీ పరిధిలో గొర్రెలకు మేకలకు పారుడు వ్యాధి నివారణపై అవగాహన కార్యక్రమ నిర్వహించి టీకాలు వేశారు. వెంకటాపురం పంచాయతీ సర్పంచ్ కర్రీ వెంకటరమణ, రేవిడి వెంకటాపురం ఎంపీటీసీ సీరసురప్పుడు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించినట్టు పాంద్రంగి పశు వైద్యాధికారి ఆర్ అనుపమ తెలిపారు. సుమారు 200 గొర్రెలకు టీకాలు వేసినట్టు తెలిపారు.

తాగునీటికి అధిక ప్రాధాన్యత

విశాలాంధ్ర - వి. ఆర్. పురం: రేఖపల్లి పంచాయతీలోని పట్టి బుచ్చయ్య వీధి నుండి సంతపాకల చెరువు వరకు పైపులైను ఏర్పాటు చేయడం జరిగిందని సర్పంచ్ పూనం సరోజిని తెలిపారు. ఈ సందర్భంగా స్విచ్ ఆన్ చేసి తాగునీటిని అందించారు. తాగునీరుకి ఎవరు ఇబ్బంది పడకూడదని ఈ కార్యక్రమం చేపట్టామని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పూనెం సత్యనారాయణ, సచివాలయం సెక్రటరీ శివప్రసాద్, సచివాలయం సిబ్బందితదితరులు హాజరయ్యారు.

పేదలకు అండగా వైఎస్సార్ బీమా

విశాలాంధ్ర - పెదగంట్యాడ: కుటుంబానికి పెద్దదిక్కుగా ఉండే వ్యక్తి చనిపోతే ఆ కుటుంబానికి ఆర్థిక పరిస్థితులు ఎదురవుతాయని ఇటువంటి సందర్భాల్లో వైఎస్సార్ బీమా కొండంత ధైర్యాన్ని ఇస్తుందని 65వ వార్డు కార్పొరేటర్ బొడ్డు నరసింహ పాత్రుడు అన్నారు. వార్డులోని రాజీవ్ మార్గ్,సంజీవిగిరి కోలనీలో ఇటీవల అకాల మరణం చెందిన బోరా మధురవాణి కుటుంబాన్ని బుధవారం వార్డు కార్పొరేటర్ పరామర్శించారు. వైఎస్సార్ బీమా కింద రూ.లక్ష సాయం మంజూరు కాగా తక్షణ సాయంగా పదివేల రూపాయలను మృతురాలి కుమార్తె జయశ్రీకి అందజేశారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు ఫణి,ఇరోతి గణేష్,వడిసెల ఈశ్వరరావు, లైన్ మెన్ నాయుడు, యర్ర రమణ, పాము అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

నేడు మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం

విశాలాంధ్ర -యలమంచిలి: పట్టణ మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం శుక్రవారం మున్సిపల్ కార్యాల యంలో జరగనున్నట్లు మున్సిపల్ అధికారులు తెలియ జేశారు. వైస్ చైర్మన్లు, మున్సిపల్ కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, సభ్యులు హాజరు కావాల్సిందిగా కోరారు.

యూటీఎఫ్ 2023 డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర - రాజవొమ్మంగి: రాజవొమ్మంగి మండల విద్యా వనరుల కేంద్రం వద్ద జిల్లాకార్యదర్శి సోర్లం రాజబాబు, యూటీఎఫ్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి దాసరి పైడిమల్లు, మిరియాల రమేష్ బాబు ఆధ్వర్యంలో మండల విద్యాశాఖ అధికారి కే. తాతబ్బాయి దొర చేతుల మీదుగా యుటిఎఫ్ 2023 సంవత్సర నూతన క్యాలెండర్, డైరీ, జీవో బుక్ ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేట్ ప్రెసిడెంట్ మిరియాల సత్యవతి, పొట్టబోయిన రమణ, జిల్లా కౌన్సిలర్ బీరబోయిన వెంకటలక్ష్మి, సెక్రెటరీ బుడి శ్రీనుబాబు, మండల సెక్రెటరీ ఈక బాపూజీ, వుళ్ళిరాము కృష్ణ, మండల ఆడిటర్ కారం శ్రీను, సిపిఎస్ మండల కన్వీనర్ సాధన పల్లి సత్యనారాయణ, సెక్రెటరీ నరసింహ మూర్తి , ఉపాధ్యాయులు కలింకోట సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పరిశీలన

విశాలాంధ్ర - వి.ఆర్.పురం: మండల కేంద్రం రేఖపల్లి పంచాయతీలో గల ఉమ్మిడివరం గ్రామంలో సిసి రోడ్డును స్థానిక సర్పంచ్ పూనం సరోజిని గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ రోడ్డు నిర్మాణం పనులు త్వరగా పూర్తి చేయాలని నాణ్యత లోపం లేకుండా చూడాలని దానికి సంబంధించిన అధికారులకు కాంట్రాక్టర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో చిక్కాల రామారావు గ్రామస్తులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కోవిడ్ సమయంలో వలంటీర్ల సేవలు భేష్

విశాలాంధ్ర - అచ్యుతాపురం: ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సచివాలయ కన్వీనర్లు, వలంటీర్లు ప్రజలకు తీసుకెళ్లాలని ఎలమంచిలి ఎమ్మెల్యే యువి రమణమూర్తి రాజు అన్నారు. గురువారం మండల కార్యాలయ ఆవరణలో కొత్తగా నియమితులైన సచివాలయ కన్వీనర్లు, వాలంటీర్లతో ఎమ్మెల్యే సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ బొడ్డేడ ప్రసాద్, నియోజకవర్గ అబ్జర్వర్ రొంగలి జగన్నాథం, ఎంపీపీ కోన సంధ్య బుజ్జి , జడ్పీటీసి లాలం రాంబాబు, కో జడ్పీటీసి నర్మాల కుమార్, మండల పార్టీ అధ్యక్షులు దేశంశెట్టి శంకరరావు, సర్పంచ్ కూండ్రపు విమలానాయుడు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలో మెగా వైద్య శిబిరం

విశాలాంధ్ర - జి.మాడుగుల: ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఫరిధిలో పాలమాడి సచివాలయంలో గల కొక్కిరాపల్లి జి టి డబ్ల్యూ స్కూల్ గురువారం అనిల్ నీరుకొండ ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం నిర్వహించినట్లు డాక్టర్ శశిక్రాంతి, డాక్టర్ విగ్నేష్ తెలిపారు. మొత్తం 870 మందికి వైద్య సేవలు నిర్వహించగా వీరిలో 20 మంది జ్వరాలతో ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో వైజాగ్ నుంచి వచ్చిన డాక్టర్లు సింధుజ. డాక్టర్ అనూష్, డాక్టర్ ప్రశాంత్, హెచ్ ఈ ఓ ప్రకాష్ పాల్గొన్నారు.

నేడు దివ్యాంగులకు ఉచిత బస్‌పాస్‌లు

విశాలాంధ్ర - ఆనందపురం: ఆనందపురం మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో దివ్యాంగుల (వికలాంగులు) ఉచిత బస్ పాస్, రైల్వే కన్సెషన్ పాస్‌ల శిబిరంను శుక్రవారం ఏర్పాటు చేసినట్టు వైఎస్ఆర్సీపీ వికలాంగుల విభాగం విశాఖ జిల్లా అధ్యక్షుడు కోరాడ అప్పలస్వామి నాయుడు తెలిపారు. భీమిలి వాస్తవ్యులు శ్రీ కళిగొట్ల స్నిగ్ధ శ్రీదేవి ఫౌండేషన్ చైర్మన్ కలిగొట్ల శ్రీరామ చంద్రమూర్తి సహకారంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్టు, పాస్‌లు కావలసిన వారు రెండు సదరం సర్టిఫికేట్ జెరాక్స్ కాపీలు, రెండు ఆధార్ కార్డు జెరాక్స్ కాపీలు, రెండు పాస్ పోర్ట్ సైజు ఫోటోలు తీసుకు రావాలని అన్నారు.